## ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.04.07.2025.

**భారత స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు**

భారత దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని తీసుకువచ్చి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి జయంతి సందర్భంగా ది.04.07.2025వ తేదీన నగర పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారు అల్లూరి సీతారామ రాజు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ. ... భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. వీరు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్న అల్లూరి సీతారామ రాజు గారి స్వాతంత్ర్య స్ఫూర్తి, పోరాటపటిమ మరియు త్యాగనిరతి గురించి బడుగు, బలహీన,ఆదివాసి మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం చేసిన సేవలను గురించి స్మరించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారితో పాటు ఇతర పోలీసు అదికారులు సి.ఎస్.బి. అధికారులు మరియు సిబ్బంది, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

★ ★ ★